1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | డిసెంబర్ 24, 2024 | www.navatelangana.com

మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శుక్రవారం మున్సిపల్ అధికారులతో సమీక్షా నిర్వహించారు. కార్పొరేటర్ల పదవి కాలం ముగుస్తుండటంతో కౌన్సిల్ సమావేశాలు త్వరలో నిర్వహించి డివిజన్ వారిగా ఉన్న రోడ్స్, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తగిన నిధులు మంజూరు చేయాలనీ సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు ఫుట్ ఫాత్ కబ్జాలు, అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని వాటికీ తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. నగరంలో అహ్మద్ బజారు లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నెల రోజుల సమయంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించి ప్రజా ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రాజేందర్, అసిస్టెంట్ కమీషనర్ శంకర్, మురళి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వింత మేక పిల్ల జననం

నవతెలంగాణ-ఎడపల్లి



మండలంలోని మంగల్‌పాడ్ గ్రామానికి చెందిన పేగడపల్లి (గవ్వల కురుమ) రామరాజుకు చెందిన మేకల మందలో ఒక మేక ఈనగా.. వింత మేక పిల్ల జన్మించింది. కాళ్లు బాగానే ఉన్నా.. తల నుదుటి బాగంలో రెండు కండ్లు వచ్చాయి. సహజంగా మేకలకు, గొర్రెలకు చెవుల పక్కనే కండ్లు ఉంటాయి. కానీ ఈ మేకకు తలపై కండ్లు రావడంతో వింత పిల్ల జన్మించింది. జన్యులోపంతో ఇలాంటి వింతలు చోటుచేసుకుంటాయని పశువైద్యాధికారులు పేర్కొన్నారు. కాగా వింత మేక పిల్లను చూసేందుకు స్థానికులు ఆసక్తి కనబర్చారు.



నినాదాలు చేస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు

జాతీయ వ్యవసాయ మార్కెట్ నూతన విధానాన్ని ఉపసంహరించుకోవాలి

- రైతు నాయకుడు జగ్జీత్‌సింగ్ దుల్లేవాల నిరాహార దీక్ష విరమింపజేయడంలో చొరవ చూపాలి
- సంయుక్త కిసాన్‌మోర్చా డిమాండ్.. కేంద్ర కమిటీ పిలుపు మేరకు నిరసన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

'జాతీయ వ్యవసాయ మార్కెట్ నూతన విధానాన్ని ఉపసవరించుకోవాలి. రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దుల్లేవాల చేస్తున్న అమరణ నిరాహార దీక్షను విరమింప చేయడానికి కేంద్రం చొరవ చూపించాలి. నోయిడా ప్రాంత రైతులను బేషరతుగా విడుదల చేయాలి. రైతు ఉద్యమంపై కొనసాగుతున్న పోలీస్ నిర్బంధాన్ని నిలిపివేయాలని' సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా ఇన్‌చార్జి వి. ప్రభాకర్, నాయకులు పల్లపు వెంకటేష్, కంజర భూమయ్య డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జాతీయ కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నూతన వ్యవసాయ మార్కెట్ విధానాల పత్రలను ధర్నా చౌక్‌లో సోమవారం దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2021 డిసెంబర్ 9 న సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి దేశ ప్రధాని మోడీ నిండు పార్లమెంట్లో రైతాంగానికి క్షమాపణ చెప్పి, కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే మూడు నల్ల చట్టాలను ఉపసహరించుకుంటానని ఎమ్మెస్పీకి గ్యారెంటీ చట్టం, రుణమాఫీ చట్టం, విద్యుత్ బిల్లు ఉప సవరణ ఇలాంటి సమస్యలను , పరిష్కారం చేస్తున్నట్లు రాతపూర్వక హామీ ఇచ్చి రైతులకు ద్రోహం చేశారని అన్నారు. ప్రభుత్వం ప్రాజెక్టులకు భూములు రైతు నుంచి భూములు సేకరించి తగు నష్టపరిహారం ఇస్తానని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయిన రైతులకు ఇవ్వకపోవడంతో సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన కేంద్ర ప్రభుత్వానికి మొరపెట్టుకోవడానికి శంభు సరిహద్దు నుండి శాంతియుతంగా పాదయాత్రతో బయలుదేరిన రైతాంగం పై ఎలాంటి హెచ్చరికలు లేకుండా రబ్బరు బుల్లెట్లతో, వాటర్ క్యానన్లతో, లాఠీ జులుపించి తమ రక్షత్వాన్ని చాటుకుందని అన్నారు.

ఈ సందర్భంగా తప్పుడు కేసులు బనాయించి మహిళలని కనీస మర్యాద చూడకుండా వంద 12 మందిని జైల్లో పెట్టడం అప్రజాస్వామిక చర్యని, ఇది నియంతృత్వానికి కు దారి తీసే చర్యా అని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువులపై సబ్సిడీలను.. ఆహార సబ్సిడీలను సుమారుగా 120 కోట్లకు పైగా తగ్గించేసిందని ఇది రైతులను మోసం చేయడమేనని రైతుల కు రెండింతల ఆదాయం తెచ్చిపెట్టే చర్య ఇదేనా అని మోడీని ప్రశ్నిస్తున్నామన్నారు. అక్రమ కేసులు రద్దు చేసుకోవాలని.. జైల్లో ఉన్న రైతులందరిని బేషరతుగా విడుదల చేయాలని.. నూతన వ్యవసాయమార్కెట్ విధానాన్ని ఉపసర్వరించుకొని డిమాండ్ చేశారు.

ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జగ్గీత్ సింగ్ తన ప్రాణానికి హాని జరిగితే మోడీ సర్కారే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. తరువాత ప్రతినిధి బృందం కలెక్టర్‌ను కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకి విజ్ఞాపన పత్రం సమర్పించి రాష్ట్రపతికి పంపాలని కోరారు. అందుకు కలెక్టర్ స్పందించి రైతుల సమస్య కాబట్టి మేము వెంటనే పంపిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ది వెంకట్ రాములు, బి. దేవారం. బి భాస్కర్, గుమ్ముల గంగాధర్, వేల్పూరి భూమయ్య, సారా సురేష్, బకారం గంగారెడ్డి, సాయి శివ కుమార్, డి గంగాధర్, పుట్టి నాగన్న, బాజన్న గారి బాబన్న, బొంబాయి గంగారం తదితరులు పాల్గొన్నారు.



గుప్పుమంటున్న గంజాయి

- సిగరెట్లల్లో నింపి గుట్టుగా విక్రయాలు
- నిర్మానుష్య ప్రదేశాల్లో వినియోగం
- పెడదారిన పడుతున్న యువత.. చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలు
- అవగాహన కల్పించినా మారని తీరు
- పలువురిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్..?

నవతెలంగాణ-కంఠేశ్వర్

అక్రమంగా ధనార్జనే లక్ష్యంగా.. పలువురు వ్యాపారులు యువతను పెడదారి పట్టిస్తున్నారు. సిగరేట్‌లలో గంజాయి పెట్టి గుట్టుగా విక్రయిస్తూ లక్షల్లో దండుకుంటున్నారు. నిర్మానుష్య ప్రదేశాలను అడ్డాగా ఎంచుకుంటున్న యువత.. గుప్పుమంటూ పీలుస్తున్నారు. దీనికి అలవాటు పడి బానిసవుతున్న యువత పెడదారి పడుతూ.. చెడు వ్యసనాలకు బానిసవుతున్నారు. గంజాయి మత్తులో అనేక క్రైమ్‌లలో పాలుపంచుకుంటున్నారు. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. ఒక వైపు పోలీసులు, మరో వైపు స్వచ్ఛంద సంస్థలు అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా.. పలువురిలో మార్పు రావడం లేదు. కాగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తాజాగా పలువురు యువకులను అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. కాగా వీరిలో కొందరు విద్యార్థులుండటం గమనార్హం.

తక్కువ డబ్బుతో ఎక్కువ కిక్కు అనుకుంటూ యువత.. గంజాయి మత్తులో మునిగి తేలుతున్నట్టు సమాచారం. రెండు బీడీ ముక్కలు లేదా సిగరెట్ కొంత గంజాయి ఆకు ఉంటే మత్తులో జోగుతున్నారు. ఇతర రాష్ట్రాల నుండి నిజామాబాద్ జిల్లాకు గంజాయి మాఫియా తన కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగిస్తుంది. గంజాయి దమ్ముకు అలవాటుపడిన యువత మత్తులో జోగుతూ తమ భవిష్యత్తును చిత్తు చేసుకుంటున్నారు. గంజాయికి విద్యార్థులు, యువత, మైనర్లు బానిసలుగా మారి, అటు ఆర్థికంగా అటు ఆరోగ్య పరంగా కష్టాలు కొని మరి తెచ్చుకుంటున్నారు. గంజాయి విక్రయించేవారు విక్రయిస్తున్న తీరు బట్టి చూస్తే సర్కారీ విభాగాల వైఫల్యాన్ని మరోమారు ఎత్తి చూపుతుంది. గంజాయి ముఠా యువతకు గంజాయిని కొంత కాలంగా అలవాటు చేసిన తీరు నిజామాబాద్ లో కలకలం రేపుతోంది. ఈ వ్యాపారం కోసం కొందరిని ఏజెంట్లు, సబ్ ఏజెంట్లుగా నియమించుకొని వారి ద్వారా యువతకు అమ్ముతున్నారు. అయితే యువత ఒక్కసారి గంజాయికి అలవాటు పడి దాని నుంచి బయటకు రాలేకపోతున్నారు. యువత బలహీనతలను ఆసరాగా చేసుకొని వ్యాపారులు తమ దందాను కొనసాగిస్తున్నారు. గతంలో పోలీసులు, ఎక్సైజ్ శాఖ గంజాయి అమ్మేవారిని కొందరిని పట్టుకుంటున్నారు. అయితే వారికి ఎక్కడినుంచి వస్తుంది ఏమిటి అనేది ఆరా తీసినప్పటికీ పూర్తిగా పట్టుకోవడంలో మాత్రం విఫలమవుతున్నట్టు సమాచారం.


కంఠేశ్వర్ చౌరస్తా వద్ద ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుంటున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

చైన్ సిస్టంలా గంజాయి విక్రయాలు

గంజాయి విక్రయాలు చైన్ సిస్టం లాగా పెరుగుతూ పోతున్నట్టు సమాచారం. గంజాయి కొనుగోలు చేసి సేవించే వారు సైతం.. మరి కొందరికి విక్రయిస్తున్నట్టు సమాచారం. దీంతో కొనుగోలు, విక్రయం, సేవించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళనకరం. ముఠాగా ఏర్పడి పెద్ద నెట్‌వర్క్‌తో గంజాయి విక్రయాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా చేస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ఎండ బెట్టిన గంజాయిని ప్యాకెట్ల రూపంలో మార్చి ప్రాంతాన్ని బట్టి 200 నుంచి 300 రూ. ల వరకు అమ్ముతున్న పరిస్థితి ఉంది. పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో వీటిని పొడిగా మార్చి సిగరెట్లలో పెట్టుకొని యువత ఆనందం పొందుతున్నారు. కొంత మంది పోకిరులు డబ్బులకు ఆశపడి స్మగ్లర్లతో చేతులు కలిపి బంగారు భవిష్యత్తు ఉన్న యువతను నాశనం చేస్తున్నారు. స్మగ్ల ర్లు తమ వ్యక్తిగత వాహనాల పైన గంజాయి తరలిస్తు పోలీసులకు అనుమానం రాకుండా నగరంలో గంజాయి సరఫరా చేస్తున్నారు.

విద్యార్థులకు సైతం..

నిజామాబాద్ నగరంలో ముఖ్యంగా పలు కాలనీల్లో నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాగా మార్చుకొని అక్కడి నుంచి తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్టు సమాచారం. అక్కడే కొనుగోలు, విక్రయం చేస్తూ సేవిస్తున్నారు. కంఠేశ్వర్, దుబ్బ, సుభాశ్‌నగర్, హమాల్‌వాడీ, గంగాస్థాన్ తదితర కాలనీల్లో యథేచ్ఛగా సాగిస్తున్నట్టు సమాచారం. కాగా ఇటీవల పక్కా సమాచారంతో దాడులు చేసి పలువురి అదుపులోకి తీసుకోగా.. పలు విస్మయకర అంశాలు వెలుగుజూశాయి. గంజాయి సేవించే వారిలో విద్యార్థులుండటం గమనార్హం. ఉన్నత చదువుల కోసం వచ్చి రూమ్‌లు కిరాయి తీసుకొని ఉంటున్న వారిలో ఎక్కువ మంది గంజాయి బారిన పడుతున్నట్టు సమాచారం. వీరు మత్తుతో పాటు అసాంఘీక కార్యకలాపాల వైపు మొగ్గుచూపుతూ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇతర జిల్లాల నుంచి కొంత మంది వ్యక్తులు తీసుకొచ్చి గుట్టు చప్పుడు కాకుండా యువతకు అధిక మొత్తంలో అమ్ముతున్నట్లు తెలుస్తుంది.

ఎన్‌ఎస్‌ఎఫ్ లే ఆఫ్‌కు 9 ఏండ్లు

- వేతనాలు చెల్లించాలని నల్లబ్యాడ్జీలతో నిజాంషుగర్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికుల నిరసన


నల్లబ్యాడ్జీలు ధరించి ఫ్యాక్టరీ ఎదుట ధర్నా చేపట్టి నినాదాలు చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

తమకు వేతనాలు చెల్లించాలని నిజాంషుగర్ ఫ్యాక్టరీ కార్మికులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ఎన్‌ఎస్‌ఎఫ్ ఎదుట కార్మికులు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ బాగా నడుస్తున్న ఫ్యాక్టరీకి లే ఆఫ్ ప్రకటించిన నేటితో 9 ఏండ్లు పూర్తయినట్టు తెలిపారు. కార్మికులను నడిరోడ్డున వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి నుంచి నేటికీ కార్మికులకు వేతనాలపై అటు యాజమాన్యం కానీ, ఇటు ప్రభుత్వం కానీ పట్టించుకోలేదని వాపోయారు. వేతనాలు లేక కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని, పలువురు రిటైర్‌మెంట్ సైతం అయినా.. వారికి ఎలాంటి బెనిఫిట్స్ అందలేదని తెలిపారు. పలువురు కార్మికులకు అనారోగ్యాలకు గురై, మరికొందరు గుండెపోటుతో మృతిచెందారని, వారి కుటుంబాలను ఇప్పటి వరకు ఆదుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక రోడ్డున పడ్డ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సభ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి ఉపేందర్, జనరల్ సెక్రెటరీ బిక్షపతి, క్యాబినెట్ రాంబాబు, శ్రీధర్, ఆంజనేయులు, శ్రీనివాస్, బాలకష్ట , రవి శంకర్ గౌడ్, రామరాజ్ , దేవదాస్ , రమణ. తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ జిల్లా బేస్ బాల్ మహిళల జట్టును అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


మహిళా జట్టును అభినందిస్తున్న కలెక్టర్

సీఎం కప్ బేస్ బాల్ మహిళల జట్టును జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. ఈనెల 18 నుండి 21 వరకు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాద్‌లో జరిగిన సీఎం కప్-2024 జిల్లా బేస్ బాల్ జట్టు ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా జిల్లా జట్టును కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. కార్యక్రమంలో డివైస్‌ఓ ముత్తన్న, జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ కుమార్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సంయుక్త కార్యదర్శి మర్కంటి సుజాత, సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి ప్రిన్సిపల్ పి.నళిని, సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల జిల్లా స్పోర్ట్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, జిల్లా కోచ్‌లు మౌనిక, హెచ్.అనికేత్, శ్రీలత, అంజలి పాల్గొన్నారు.

ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- ప్రజావాణి వినతులపై అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తదితర సమస్యలపై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఆయా శాఖాధికారులు సాధ్యా సాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు (84) అర్జీలు ప్రజావాణిలో వచ్చినట్టు తెలిపారు. అర్జీదారు దరఖాస్తు పై తీసుకున్న చర్యల గురించి దరఖాస్తు దారునికి తెలియపరచాలని అన్నారు.


ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను వేగవంతం చేయాలని, ఎంపీడీఓలు సూపర్ చెక్ చేయాలని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ ప్రాంతంలో సర్వే పనులు మందకొడిగా సాగుతున్నాయని, సర్వేను వేగవంతం చేయాలని, దోమకొండ మండలంలో సర్వే వేగంగా నిర్వహించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వేయర్స్ విధులు నిర్వహించాలని అన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ లో కలెక్టర్ మాట్లాడుతూ, టీ ప్రైడ్ క్రింద షెడ్యూల్ కులాల నలుగురికీ రు. 11,99,333/- లు, ఏడుగురు షెడ్యూల్ తెగల వారికి రూ. 21,58,351/- లు , ఒక ఫిజికల్లి హండిక్యాప్డ్ నకు రు. 3,31,211/- లు పెట్టుబడి రాయితీ మంజూరుకు ఆమోదించనైనదని తెలిపారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు విస్మరిస్తున్న సీఎం

- రేవంత్‌రెడ్డికి సైతం కేసీఆర్ గతే
- ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేఏ పాల్
- ఆర్ కృష్ణయ్య, మందకృష్ణ మాదిగలాగా అమ్ముడుపోయే నాయకుడిని కాదని వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజల సమస్యలను విస్మరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కే సీఆర్ కు పట్టిన గతే పడుతుందని కేఏ పాల్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన సద్దాం హుస్సేన్ లాగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక హోటల్లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పాలన కోసమే తాను పర్యటనలు చేపట్టినట్లు వెల్లడించారు. మే 10వ తేదీ లోపు 100 గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. హైడ్రా పేరిట 422 భవనాలను అక్రమంగా కూల్చివేశారని, రేవంత్ రెడ్డి మాత్రం ఆయన తమ్ముడి బిల్డింగ్‌ను ఎందుకు కూల్చలేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి టాక్స్ వసూలవుతుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలది పచ్చి అబద్దాల పాలన అని ఆయన అన్నారు. ఈ రెండు ప్రభుత్వాలలోనూ సర్పంచులు అప్పుల పాలయ్యారని విమర్శించారు.

పార్టీలకతీతంగా అభ్యర్థులు సర్పంచులుగా పోటీ చేయాలని, అలాంటి వారికి తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. నేను ఆర్ కృష్ణయ్య, మందకృష్ణ మాదిగలాగా అమ్ముడుపోయే నాయకుడిని కాదని ప్రాణం ఉన్నంతవరకు ప్రజల కోసం పోరాటం చేస్తానని ఈ సందర్భంగా కేఏ పాల్ వెల్లడించారు. కన్నీరు తుడుద్దాం గ్రామాలను బాగు చేద్దాం అనే నినాదంతో గ్రామాల పర్యటన చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు మద్దతు



మాట్లాడుతున్న కేఏ పాల్

సమగ్ర శిక్షా ఉద్యోగులకు ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్ మద్దతు తెలిపారు. సోమవారం నగరంలోని దీక్షా శిబిరానికి వెళ్లి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు తన పూర్తి మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఆటో ఢీకొనడంతో వృద్ధుడు మృతి

నవతెలంగాణ-మాక్లూర్

ఆటో ఢీ కొనడంతో వృద్ధుడు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం దాస్ నగర్ నుంచి గాలిబ్ నగర్ వెళుతున్న ఆటో అతి వేగంగా వచ్చి నడుచుకుంటూ వెళుతున్న మాదాపూర్ గ్రామానికి చెందిన యాదగిరి (65) ని ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు భిక్షాటన చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంటాడాని తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. శవాన్ని పోస్టూ మాత్రం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించమన్నారు.

వంటావార్పుతో ఉద్యోగుల నిరసన


వంటావార్పు నిరసనలో భాగంగా శిబిరంలో భోజనం చేస్తున్న ఉద్యోగులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల ధర్నా చౌక్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా సోమవారం వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు ప్రధాన కార్యదర్శి ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇకనైనా మేల్కొనాలని తమ యొక్క న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు ఇప్పటివరకు సుమారుగా 169 మంది ఉద్యోగులు మరణించిన వారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున చిల్లి గవ్వ కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదని, అంతేగాకుండా తీవ్రమైన పనిభారంతో ఒత్తిడిలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు పనిచేస్తున్నారని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ ,మహిళా అధ్యక్షురాలు గంగామణి, మహిళా కార్యదర్శి స్వప్న, నాయకులు ప్రకాష్, అప్సర్, రవి కిరణ్, జాన్ సత్యపాల్ గంగాధర్, ప్రభు ,రమేష్ ,రాణి, సుప్రజా ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ వేతనాలు ఇప్పించండి

- మెప్మా ఆర్పీల వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్


వినతిపత్రం అందజేస్తున్న ఆర్పీలు

నిజామాబాద్ జిల్లా అర్బన్‌లో మెప్మా విభాగంలో పని చేస్తున్న రిసోర్స్ పర్సన్స్‌కు నవంబర్ నెల వేతనాలు ఇప్పించాలని మెప్మా రిసోర్స్ పర్సన్ జిల్లా అధ్యక్షురాలు స్వర్ణలత కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు స్వర్ణలత మాట్లాడుతూ.. 210 మంది రిసోర్స్ పర్సన్స్ గా పనిచేస్తున్నామన్నారు. 29 మందిమి రిసోర్స్ పర్సన్స్ వివిధ రకాల అనారోగ్య సమస్యలతో సమగ్ర కుటుంబ సర్వే, కుల గణన చేయలేకపోయామన్నారు. జీతాలకు నవంబర్ నెలకు సంబంధించిన టూర్ డైరీలు సంబంధిత అధికారులు తీసుకావడం లేదని, సర్వే చేయనందున టూర్ డైరీ తీసుకోమని పై అధికారులు చెబుతున్నారని తెలిపారు. అయినప్పటికీ 51 రకాల సర్వేలు చేశామన్నారు. ఎప్పుడు ఎలాంటి రెమినేషన్ తీసుకోలేదని, ప్రభుత్వానికి సంబంధించిన పనులు చేయడానికి మేము సిద్ధమే అని తెలిపారు. కావున నవంబర్ నెల జీతాలను ఇప్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్వప్న, సౌమ్య, శోభ ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దు



- వేల్పూర్ నూతన ఎస్సై బి.సంజీవ్

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దని, ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటిస్తూ ప్రయాణాలు చేస్తూ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్సై బి .సంజీవ్ సోమవారం తెలిపారు. ఇటీవల స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సైగా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోన్ యాప్‌కు దూరంగా ఉండాలని, అపరిచిత నంబర్ల నుంచి ఫేస్‌బుక్, వాట్సాప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కు స్పందించవద్దని అన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడిన వారు వెంటనే 19 30 కు సమాచారం అందించాలని సూచించారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్‌కు సన్మానం

నవతెలంగాణ-ముప్కాల్

టీఎస్‌యూటీఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఓ.రమేష్‌ను సోమవారం ముప్కాల్ 'గ్రామపరిరక్షణ సమితి' ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినట్టు ప్రధాన కార్యదర్శి సంజీవ్ థామస్ తెలిపారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్ యూటీఎఫ్ ఎనలేని పోరాటం చేయాలని సూచించారు. కార్యక్రమంలో 'గ్రామ పరిరక్షణ సమితి' అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, సలహాదారులు టి.సాయన్న, గద్దల గంగారాం, కట్ట మహేష్, కల్లు స్వామి, గ్రామ పెద్దలు ముస్కు నర్సయ్య దాసరి నర్సింగ్ దాస్, గురుడు దయానంద్, తదితరులు పాల్గొన్నారు.



సన్మానించిన పలువురు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని ముచ్కూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 10మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని యుఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం భారత్ ఐక్య విద్యార్థి ఫెడరేషన్-యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో నిర్వహిస్తున్న సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్దిసూరి హాజరై సమ్మెకు మద్దతుగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను పట్టించుకోవడంలేదని, తామ అధికారంలోకి వస్తే వారందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత మర్చిపోవడం సరికాదన్నారు. వెంటనే చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించే రకంగా కృషి చేయాలని, ఈ ఉద్యమం విజయవంతం అయ్యేంతవరకు యూఎస్ఎఫ్ఐ కలిసి వస్తుందని అన్నారు.

లైంగిక సమస్యలకు నూతన చికిత్సలు



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మానసిక వైద్య ప్రక్రియలో లైంగిక సమస్యలకు నూతన చికిత్సలు అనే అంశంపై ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నాగపూర్‌లో జరిగిన సదస్సుకు ముఖ్య వక్తగా హాజరై డాక్టర్ విశాల్ ఆకుల ప్రసంగించారు. భారత మానసిక వైద్య సమాజం జాతీయ యువ మానసిక వైద్యుల సదస్సు పాట్నాలో ఆదివారం నిర్వహించారు. ఈసదస్సులో అడ్వాన్సుడ్ ట్రీట్మెంట్ ఇన్ సెక్సువల్ డిసార్డర్స్ సైకియాట్రిక్ ప్రాక్టీస్ అనే అంశంపై డాక్టర్ మనస్వి గౌతమ్ జైపూర్, డాక్టర్ నిష్కాసింహ పాట్నా, తదితరులు పాల్గొని విలువైన అభిప్రాయాలను పంచుకున్నామని తెలిపారు. ఈ సమావేశానికి డాక్టర్ టీఎస్ ఎస్ రావు, డాక్టర్ కె. మిశ్రా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశా ల్ ఆకుల నిర్వాహకుల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఆయన భారత మా నసిక వైద్య సమాజ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీకాంత్ రాఠీ, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ప్రీతం చండోక్ తనకు అవకాశంకల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లోని లయన్స్ క్లబ్ భవనంలో ప్రతి మంగళవారం బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు లయన్స్ క్లబ్ చైర్మన్ చాకు లింగం సోమవారం పేర్కొన్నారు. ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మోతి బిందు ఉన్న వారిని గుర్తించి ఉచితంగా శస్త్ర చికిత్స చేయిస్తామని తెలిపారు. గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అగ్నివీర్ వాయు పోస్టుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారత వాయు సేన (ఇండియన్ ఎయిర్ ఫోర్స్)లో అగ్నివీర్ వాయు పోస్టుల నియామకం కోసం నోటిఫికేషన్ జారీ చేశారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. అర్హులైన యువతీ, యువకులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అగ్నివీర్ వాయు పోస్టుల భర్తీ కోసం భారత వాయు సేన అర్హులైన అవివాహిత స్త్రీ, పురుష అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండి, 2005 జనవరి 01 నుండి 2008 జూలై 01 మధ్యన జన్మించి ఉండాలన్నారు. అర్హులైన వారు 2025 జనవరి 07 నుండి జనవరి 27 వ తేదీ లోపు https://agnipathvayu.cdac.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి 2025 మార్చ్ 22 నుండి ఆన్లైన్ ఎగ్జామ్స్ నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాకు చెందిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని దోంచంద గ్రామానికి చెందిన డబ్బ గంగు అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకోగా ఆమెకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 48 వేల రూపాయలు చెక్కు రావడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశారు. డబ్బుల మంజూరుకు కృషిచేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవిరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదేం గంగాప్రసాద్, కమ్మర్ పెల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి, నాయకులు ఇప్ప గంగయ్య, ఆశిరెడ్డి హన్మంత్ రెడ్డి, చిన్నోళ్ళ లింగారెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్పు పోటీలకు ఆలూర్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్రస్థాయి సీఎం కప్పు కబడ్డీకి ఆలూరు విద్యార్థులు కే.సుప్రియ, రాష్ట్రస్థాయి సీఎం కప్ వాలీబాల్ కు రాణి ఎంపిక అయ్యారు. వీరిని ప్రధానోపాధ్యాయులు నరేందర్, పాఠశాల పిడి రాజేష్ అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ఆలూరు పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో క్రీడల్లో, చదువులో ముందుండాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కే సుప్రియ ఈనెల 27 నుండి 30 వరకు మహబూబ్ నగర్‌లో జరిగే కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని, రాణి ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ సీఎం కప్ పోటీలలో పాల్గొంటుందని పిడి రాజేష్ తెలిపారు. ఈ ఎంపిక ఎడపాధ్యాయ బృందం వీడీసీ సభ్యులు బార్ల ముత్యం ,సుమన్ గంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రాజేష్, సుబ్బారెడ్డి, శివరెడ్డి, రాం ప్రభు, నరేందర్, శ్రీకాంత్ , అష్ఫాక్ చిత్ర, సుమలత పాల్గొన్నారు.

తెలంగాణను ధాన్యాగార రాష్ట్రంగా తీర్చుతున్నాం

- నిజాంసాగర్ నీటి విడుదలలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్. భూపతిరెడ్డి

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని న్యాల్కల్ గ్రామ శివారులోని మాసాని చెరువు ద్వారా నిజాంసాగర్ నీటిని కెనాల్ ద్వారా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రబీ పంటను సాగు చేయడానికి ఈ కెనాల్ ద్వారా దాదాపు 15,000 ఎకరాలకు నీరు ఉపయోగపడుతుందని తెలిపారు. 10 రోజులకు ఒకసారి ఆరు విడుదలగా ఏప్రిల్ 5వ తేదీ వరకు ఈ నీటి విడుదల కొనసాగుతుందని ఆయన తెలిపారు రుణమాఫీ చేశామని, రైతులకు బోనస్ కూడా అందజేస్తున్నామని, పంట బీమా కూడా అమలు చేస్తామని, రైతులకు కావలసిన పనిముట్లన్నీ సబ్సిడీ రూపంలో అందజస్తామని అన్నారు. దేశంలోనే తెలంగాణను ధాన్యగారంగ చేసి తీరుతామని ఆయన తెలిపారు. ధరణిస్థానంలో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటు చేసి సమగ్రంగా చర్చించి భూభారతి సైట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ వెబ్సైట్ ద్వారా సాదా బైనామా, దేవాలయ భూములు, ఇనామ్ భూములను రెగ్యులర్ చేస్తామని, భూభారతి ద్వారా ఎటువంటి అవినీతికి తావు లేకుండా నిక్కచ్చిగా ఉంటుందని ఆయన తెలిపారు. రైతులకు రైతు భరోసా ఇవ్వటం లేదని కేటీఆర్ ఉత్తరాలు రాస్తున్నారని, ఆయనకి ఇంకా అధికార దాహం పోలేదని రైతులను తప్పు దోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నాడని ఈ పద్ధతి మార్చుకోవాలని అన్నారు. వారి ప్రభుత్వ హయాంలో గుట్టలకు, మైనింగ్ భూములకు ఇండస్ట్రియల్ భూములకు రైతుబంధును ఇచ్చి ప్రభుత్వ ధనాన్ని దాదాపు 21వేల కోట్లు దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు.

సినిమా రిలీజ్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా సినిమా రంగానికి వ్యతిరేకం కాదని, అసలు సినిమా రంగాన్ని ప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీ అని, ఇక్కడ ప్రభుత్వ స్థలాలు ఇచ్చి సినీ రంగాన్ని ప్రోత్సహించిన ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. పుష్ప సినిమా విషయంలో అనవసరంగా అల్లు అర్జున్ రాద్ధాంతం చేస్తున్నాడని, ఆయన సినిమా మూలంగానే రేవతి అనే మహిళ మృతి, ఆమె కొడుకు కూడా ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని, అటువంటి తప్పుచేసి కూడా ఇంకా సిగ్గు లేకుండా రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడం కరెక్ట్ కాదని అన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ సినిమా అని ఘాటుగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన మాట్లాడే కనీస అర్హత కూడా లేదని, ఒక సినీ వ్యాపారివని తెలంగాణకు ప్రజలకు నీ కాంట్రిబ్యూషన్ ఏముందని, ప్రజలు సినిమా చూడడం మానేస్తే నీ పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇకనైనా మారకపోతే ఇక్కడ ఉండలేవని, నరబలి జరిగింది సినిమా పెద్ద హిట్ అయితదని అంటావా కనీసం నీకు మానవత్వం కూడా లేదా అని అన్నారు. ఇలా ఉంటే తెలంగాణలో తిరగనివ్వమని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అల్లు అర్జున్‌పై తీవ్రమైన విమర్శలు చేశారు. కార్యక్రమంలో బాడ్సి సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, సాయికుమార్, జలందర్, అనిల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నిజాంసాగర్ నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

పీవీ నరసింహారావు ఘన నివాళు ..

బోర్గాం పి చౌరస్తాలో గల మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు విగ్రహానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డితో కలిసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని ఆ సంస్కరణల మూలంగానే ఈరోజు ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది అలాగే ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి..

మండలంలోని బోర్గాం-పి శివారులోని మోటాడి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడారు. మనం చేసే ప్రతి మంచి పనిలో ఏసు మార్గం ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దళితులను బీజేపీకి దూరం చేసే కుట్ర

- అమిత్‌షా వ్యాఖ్యలను వక్రీకరించారు : ఎస్సీ మోర్చా

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ అమిత్‌షా మాట్లాడిన మాటలను వక్రీకరించి దళిత సమాజాన్ని భారతీయ జనతా పార్టీకి దూరం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని దళిత నాయకునిగా కాకుండా ప్రపంచ మేధావిగా గుర్తిస్తుందన్నారు. ఇంతకుముందు జరిగిన పార్లమెంట్ ఎలక్షన్స్‌లో కూడా భారతీయ జనతా పార్టీ ఈ దేశంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తదని ఒక ప్రచారాన్ని నిర్వహించి దళిత ఓట్ బ్యాంక్‌ని కూలగొట్టాలని కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేయలేదని, రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ వస్తుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ దళితులకు వ్యతిరేకమైతే ఎంఎస్ఎంఈ కింద అనేకమంది దళిత మహిళలకు లోన్లు ఇచ్చి వారిని కాబోయే పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతా ఉన్నారని అన్నారు. అలాగే డిక్కీ పేరు మీద యువతి యువకులకు ఆర్థిక తోడ్పాటు అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా అవకాశాన్నిస్తున్నామని తెలిపారు. అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నడిచిన ప్రదేశాన్ని పంచ తీర్థాలు పేరుతో క్షేత్రాలుగా నిర్మిస్తున్నామని అన్నారు. మహారాష్ట్ర ఎలక్షన్స్ లో దళితులంతా భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించారని, దీన్ని ఓర్వలేక ఇటువంటి కుట్రలను, కుతంత్రాలను కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టిందని తెలిపారు. కార్యక్రమంలో కుమార్, సందీప్, కెప్టెన్ రాజు ముత్యాలు సంజీవ్ బాలకృష్ణ, పవర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ శివప్రసాద్

నూతన వ్యవసాయ సాగు పద్ధతులపై అవగాహన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండలంలోని పోచంపల్లి గ్రామంలో జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ రైతులకు నూతన వ్యవసాయ సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయిరాం రాజ్ మాట్లాడుతూ.. రైతులు పంటల సాగులో పాత విధానాలకు స్వస్తి పలికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. తద్వారా ఉత్పాదిక వ్యయాన్ని సాధ్యమైనంత తగ్గించుకొని దిగుబ డులు పెంచుకుంటే వ్యవసాయం లాభాల బాట పడు తుందని పేర్కొన్నారు. రైతులు నూతన వ్యవసాయ పద్ధ తులు అవలబించాలని కోరారు. అనంతరం భారతదేశ ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆవరణంలో పండ్ల మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు చింత శ్రీనివాస్, ఓంకార్, సనూత్న, గ్రామ రైతులు రాజేందర్, రాజేశ్వర్, రమేష్, చిన్నయ్య, మోహన్, జంగయ్య, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళ మృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని ఓ మహిళ మతి చెందిందని నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయిరెడ్డి సోమవారం తెలిపారు. సుమారు మహిళ 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు ఉంటుందన్నారు. కామారెడ్డి -ఉప్పల్వాయి రైల్వే స్టేషన్ మధ్యలో రైలు బండి క్రింద పడి మతి చెందింది. మతురాలి వద్ద ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఎవరైనా మహిళను గుర్తిస్తే నిజామాబాద్ రైల్వే ఎస్సై నెంబర్ 8712658591కు తెలియజేయాలన్నారు.

హమల్‌వాడిలో 3 చోట్ల దొంగతనం

- నగదు, బంగారం చోరీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని హమాల్‌వాడిలో దొంగలు అలజడి రేపారు. ఆదివారం రాత్రి మూడవ టౌన్ ప్రాంతంలోని హమాల్‌వాడిలో మూడు చోట్ల దొంగతనాలకు పాల్పడ్డారు. హమాల్‌వాడిలోని ముదిరాజ్ సంఘంలో, మైసమ్మ గుడిలో చోరీలకు పాల్పడ్డారు. సోమవారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. హమాల్‌వాడిలోని మల్లారి అనురాధ అనే మహిళ ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం పగులగొట్టి 5 తులాల బంగారు నగలు, 25 తులాల వెండి నగలు. రూ.20 వేల నగదు, ఓ టివిని ఎత్తుకెళ్లారు. అదేవిధంగా మైసమ్మగుడిలో ఇత్తడి విగ్రహంను ఎత్తుకెళ్లారు. తరువాత వాటిని దూరంగా వదిలి వెళ్లడం గమనార్హం. ముదిరాజ్ సంఘం తాళాలు పగుల గొట్టిన అక్కడ ఏమి దొరకపోవడంతో దొంగలు వెనుదిరిగారు. స్థానిక ఎస్ఐ ఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి వివరాలు సేకరిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దివ్యాంగ ఉద్యోగుల సమావేశం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్‌లోని పోచమ్మ గల్లీలోగల కార్యాలయంలో "జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 3న రవీంద్ర భారతి హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉద్యోగిగా బట్టు కష్టారెడ్డి అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా ఇటీవల పదవీ విరమణ పొందిన మండల పరిషత్ అభివద్ధి అధికారి భారతి, జిల్లా వయోజన విద్యా అధికారి బాపురావు, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు హన్మండ్లు కలిసి కృష్ణారెడ్డిని సన్మానించారు. జిల్లా కార్యవర్గంలో జయసాగర్‌ను ఉపాధ్యక్షులుగా, ఎన్.గంగాధర్‌ను జాయింట్ సెక్రెటరీగా, డి. గంగాధర్‌ను ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు రాజన్న, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకర్, రాజు, కృష్ణ మూర్తి, ట్రెజరర్ బసవయ్య, కోటి రెడ్డి, దత్తు, నరేందర్, మల్లుగొండ, నాగమణి, కార్యవర్గ సభ్యులు కమిటీ మెంబర్లు పాల్గొని సంఘ అభివద్ధికి ప్రతి దివ్యాంగ ఉద్యోగి కషి చేయాలని అన్నారు.

గుంపులుగా వీధి కుక్కల స్వైర విహారం

- రోజురోజుకు పెరుగుతున్న కుక్కల బెడద

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా స్వైరవిహారం చేస్తున్నాయి. కనిపించిన వారిని హడలెత్తిస్తూ దాడి చేస్తున్నాయి. పలు వీధుల్లో వీధి కుక్కలు బెడద శృతి మించి ఇద్దరు చిన్నారులపై ఇటీవల దాడి చేశాయి. ప్రధాన రహదారులపై గుంపులు గుంపులుగా తిష్ట వేస్తున్నాయి. వీధుల గుండా నడుచుకుంటూ పోయే వ్యక్తులకు, వాహనదారుల వెంటపడి భయపడుతున్నాయి. నిత్యం ఏదో ఒకచోట బాధితులు కుక్కల భారిన పడి ఆస్పత్రులకు వెళ్తున్న సందర్భాలు ఉన్నాయి. మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో కూడా కుక్కల బెడద పరిస్థితి తీవ్రంగా ఉంది. పదుల సంఖ్యలో గుంపులు గుంపులుగా తిరుగుతున్నా అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గ్రామాల్లో ద్విచక్ర వాహనాలపై వెళు న్న వ్యక్తులపై వెంబడించడంతో కిందపడి ఆస్పత్రి పాలయ్యారు. అధికారులు స్పందించి గ్రామాల్లో స్వైరవిహారం చేస్తున్న కుక్కలను తరలించాలని ప్రజలు కోరుతు న్నారు. చిన్నపిల్లలను బయటకు పంపాలంటే భయపడు తున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువవుతుందని, కుక్కలను నియంత్రించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడదను అరికట్టాలని మండల, పరిసర ప్రాంత గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



గుంపులుగా తిరుగుతున్న వీధికుక్కలు

అంబేద్కర్‌పై వ్యాఖ్యలకు నిరసన



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని దాస్ నగర్ కూడలి వద్ద సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన కార్యక్రమం సోమవారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండ గంగాధర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌ను అవమానిస్తూ పదేపదే అంబేద్కర్‌పేరు స్మరించడం ఆయనేమన్న దేవుడా.. అంటూ అదే హిందూ దేవుళ్లను స్మరించుకుంటే ఏడు జన్మల స్వర్గాలు దొరుకుతాయని అన్నారని, ఇది మనువాదానికి నిదర్శనమని అన్నారు. ఎంపీగా గెలవడం రాజ్యాంగ బద్ధంగానేజరిగిందని, దానిని గుర్తుంచుకోవాలని తెలిపారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌కు క్షమాపణ చెప్పాలని అన్నారు. అనంతరం ద్యారంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను అవమానించిన వారు ఎంత గొప్ప వారైనా ప్రభుత్వం శిక్షించాలని, అమిషా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ద్యారంగుల శ్రీనివాసు, రేపటి సుదర్శన్, దండగల నరసింహులు పాల్గొన్నారు.

కృతజ్ఞతా సభకు తరలిరండి

నవతెలంగాణ-మాక్లూర్

నిజామాబాద్‌లోని న్యూ అంబేద్కర్ భవనంలో నిర్వహించే కృతజ్ఞతా సభకు తరలి రావాలని రాష్ట్ర ఉపాధ్యాయ పండిత్ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణచారి కోరారు. సోమవారం మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు, హిందీ, ఉర్దూ పండితులందరూ ఈ నెల 29 న జరగబోయే సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు రాజేందర్, సుదర్శన్, రాజు, రామ కృష్ణ రెడ్డి, సురేందర్, శారద పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన



నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్ మండలంలోని బెజ్జోరా గ్రామంలో నర్సరీని పరిశీలించి, మొక్కలను రక్షించాలని సూచించారు. ముచ్కూర్ గ్రామంలో పశువుల షెడ్డు నిర్మాణం పనులను సందర్శించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో జి.నర్సయ్య, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు అత్యవసర సేవలను వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజలు అత్యవసర సేవలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఆలూరు మండల కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ సర్వీస్‌ను ఎమ్మెల్యే సోమవారం కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. అత్యవసర సేవలకు 108 కాల్ చేసి ఉచిత సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. నూతనంగా మండలానికి అడిగిన వెంటనే మంజూరు చేసిన వైద్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహకు, కాంగ్రెస్ ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఆర్ఐ రఫీక్, ఆలూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, విడీసీ అధ్యక్షులు బార్ల ముత్యం ,108 సిబ్బంది రూపేష్, నాయకులు నవనీత్, మల్లేష్, నాడిశెరం మల్లయ్య, సుమన్, తదితరులు పాల్గొన్నారు.



అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

రైతులకు సన్మానం



రైతులను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రైతు దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆఫీసు లో రైతులను ఘనంగా సన్మానించారు ఏఎంసి చైర్మన్ ముప్ప గంగారెడ్డి ఈ కార్యక్రమంలో సెక్రటరీ అపర్ణ, ఏఎంసి డైరెక్టర్లు మల్లేష్ , రఘువీర్, మంగిత్య, కాలూర్, మాజీ సర్పంచ్ అగ్గు బోజన్న, మోపాల్ మండల అధ్యక్షులు సాయిరెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీల కార్యవర్గం నియామకం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కన్‌కల్ గ్రామంలో 141, 142 బూత్ కమిటీలను నియమించినట్టు బీజేపీ మండలాధ్యక్షులు సంతోష్‌రెడ్డి సోమవారం తెలిపారు. అధ్యక్షులుగా పుల్గం అనిల్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్రావు, తిరుపతిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికైన నూతన కార్యవర్గం

అంబులెన్స్ ఏర్పాటుతో హర్షం

నవతెలంగాణ-మద్నూర్

వైద్య సౌకర్యాలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మద్నూర్ ఆసుపత్రికి ఒకటి, డోంగ్లి ఆసుపత్రికి మరోటి 108 అంబులెన్స్‌లను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. అంబులెన్స్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు మండల ప్రజలు అభినందనలు తెలుపుతునాన్రు.



నిలబడి వెళ్లాల్సిందే

- నిండి వస్తున్న బస్సులు
- మద్నూర్‌లో ఎక్కేవారికి సీట్లు కరువు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులు ఎన్ని నడిపినా ప్రయాణికులు నిలబడి వెళ్లాల్సిన దుస్థితే నెలకొంటుంది. దీనికి కారణం ప్రయాణికులు పెరగడమే. బాన్సువాడ డిపో అధికారులు బాన్సువాడ టు దెగ్లూర్ బస్సులు నడుపుతోంది. అయితే వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు మద్నూర్ బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి చూడాల్సిందే. అయిన బాన్సువాడ నుంచి మద్నూర్ వరకు బస్సులు వచ్చేసరికి పూర్తిగా నిండిపోతున్నాయి. మద్నూర్‌లో బస్సు ఎక్కే ప్రయాణికులకు ఖాళీ సీట్లు ఉండకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మద్నూర్‌లో బస్సు ఎక్కిన ప్రయాణికులు నిలబడి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటుంది. మద్నూర్ మండల కేంద్రం ఇటు మహారాష్ట్ర అటు కర్నాటక ఇరు రాష్ట్రాలకు బార్డర్‌లో ఉండటంతో దేగ్లూర్ నుంచి వచ్చే బస్సులు అక్కడే నిండి రావడంతో మద్నూర్‌లో ప్రయాణికులు స్టాండింగ్‌లోనే వెళ్లవలసిన దుస్థితి నెలకొంది. మద్నూర్ నుంచి బాన్సువాడ వైపు ఇటు బోధన్ అటు జుక్కల్ వైపు వెళ్లే ప్రయాణికులు వందల సంఖ్యలో ఉంటున్నారు. ప్రయాణికులను సరిపోయే విధంగా బస్సు ట్రిప్పులు మరికొన్ని పెంచాలని రోడ్డు రవాణా సంస్థను ప్రయాణికులు కోరుతున్నారు.

వికలాంగులకు పెన్షన్ పెంచాలి

- ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.గంగాధర్ డిమాండ్
- మున్సిపల్ కార్యాలయం ఎదుట వికలాంగుల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న వికలాంగులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

వికలాంగులకు పెన్షన్ పెంచాలని ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం ఎన్‌పీఆర్డీ ఆధ్వర్యంలో బోధన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట వికలాంగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.గంగాధర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుంచి రూ.6000లకు పెన్షన్ పెంచాలని, కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం వికలాంగులకు రూ.300 ఇస్తుందని, దానిని 3000లకు పెంచాలని అన్నారు. వృద్ధులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు రూ.4000 పెన్షన్ ఇవ్వాలని, ప్రతి వికలాంగుడికి అంత్యోదయ కార్డు ద్వారా ప్రతినెల 35 కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలని అన్నారు. చదువుకున్న వికలాంగులకు బ్యాక్‌లాగ్ పోస్టులలో ఐదుశాతం రిజర్వేషన్ పోస్టులు భర్తీ చేయాలని, ఇంటి స్థలాలు, ఇంటి రుణాలు ఐదుశాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 26 లక్షల మంది వికలాంగులకు వెంటనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, సదరన్ క్యాంపులు విడివిడిగా నిర్వహించి వికలాంగుల సర్టిఫికెట్లను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ అధ్యక్షులు గంపల శంకర్, పట్టణ కోశాధికారి సంగీత, ఉపాధ్యక్షులు రవి, బాయమ్మ కోటిగిరి మండల అధ్యక్షులు శివ, బోర్ర సాయిలు, గోపాల్, గంగామణి, శ్రీకాంత్, సౌజన్య, కుమ్మరి గంగారం, సాయిలు, సాయమ్మ, ఎక్కెలరాములు, రాజు, రహీం, మాధవ, బాలమణి, లింగమని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

29న ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-తాడ్వాయి

ఈనెల 29న ఎల్లారెడ్డి నియోజకవర్గ ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్టు మండల అధ్యక్షులు గంగా చరణ్ గుప్తా సోమవారం తెలిపారు. ఈ సమావేశం మండలంలోని అబ్దుల్ నగర్ శివారులో సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డి అతిథి గృహంలో జరుగుతుందని ఈ సమావేశానికి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కంచర్ల లింగం గుప్తా ఆమెటి రమేష్ గుప్తా తాడ్వాయి అధ్యక్షులు కాశిట్టి రాముని గుప్తా కంచర్ల బాలకిషన్ గుప్తా లు హాజరవుతారని ఈ సమావేశానికి నియోజకవర్గ ఆర్యవైశ్య బంధుమిత్రులు హాజరుకావాలని ఆయన కోరారు.

ప్రభుత్వ న్యాయవాదులకు సన్మానం



న్యాయవాదులను సన్మానించిన పలువురు

నవతెలంగాణ-బోధన్

బోధన్ కోర్టులకు ప్రభుత్వ న్యాయవాదులుగా నియమించబడిన మహమ్మద్ గౌశుద్దీన్, బొగ్గుల రవీందర్‌ను సహచర న్యాయవాదులు సోమవారం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ న్యాయవాదులుగా నియామకం పొందిన సందర్భంలో వారికి బోధన్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ బార్ అసోసియేషన్ కార్యదర్శి కోటేశ్వరరావు, న్యాయవాదులు వి.ఆర్ దేశాయ్, విఎం.సుధాకర్, అడ్లూరి శ్రీనివాస్, సిహెచ్‌వి హన్మంతరావు, బాణోత్ రమేష్, టి.శంకర్, అజయ్, జి.రవీందర్, ధర్మయ్య, కల్యాణి, రాఘవేంద్రర్, ఫెరోజ్, వసీం, సత్యనారాయణ, గంగాధర్‌గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి దరఖాస్తులు నిల్

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తహసీల్దార్ రహీముద్దీన్ తెలిపారు. ఈ సమావేశం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారి నరసింహులు, ఏపీఎం మనోహర్, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారని తెలిపారు.

మత్తడి పోచమ్మ ఆలయాభివృద్ధికి విరాళాల సేకరణ



ఆలయాభివృద్ధికి విరాళం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలో సోమవారం మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ సభ్యులు విరాళాలు సేకరిస్తున్నారు. గ్రామ సమీపంలోని పెద్దవాగు దగ్గర గల ఆదిపరాశక్తి మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధికి స్వచ్ఛందంగా వ్యాపారులు కుల సంఘాల సభ్యులు అన్ని వర్గాల సభ్యులు విరాళాలు అందిస్తున్నారు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని పలువురి వద్దకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెళ్లి విరాళాలు సేకరించారు. మంగళి అంజయ్య రూ.12 వేలు, వడ్ల గంగాధర్ రూ.11 వేలు, ఎర్రపాడ్ గ్రామానికి చెందిన బద్దం మహేందర్‌రెడ్డి రూ.11 వేలు, చిన్న గంగారెడ్డి రూ.11 వేలు, రాజయ్య రూ.11వేలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయ కమిటీ సభ్యులకు విరాళాలు అందజేశారు. విరాళం అందించిన దాతలను సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పోతగోని శంకర్‌గౌడ్, అధ్యక్షులు దురిశెట్టి అశోక్, ఆలయ కమిటీ సభ్యులు బుర్ర నారాగౌడ్, మారుతి, కౌడ రవి, పోశెట్టి, బాలయ్య, శ్రీనివాస్, బైరయ్య, అంజయ్య, దత్తు, రాములు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని ఎర్రపాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు సోమవారం వైద్య పరీక్షలు చేసినట్లు వైద్యాధికారిని హాజీమం తెలిపారు. రక్త, మూత్ర, షుగర్, బిపి తదితర పరీక్షలు 30 మంది గర్భిణులకు పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరున్నారు.



గర్భిణులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

నజీర్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని గోపాల్‌పేట్ గ్రామానికి చెందిన టీవీ మెకానిక్ నజీర్ ఆదివారం గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఇమామ్ కుటుంబ సభ్యులకు ఆర్థికసాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని నజీర్ కుటుంబ సభ్యులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో గోపాల్‌పేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొరపతి శేఖర్, షాయద్ పాషా, మసూద్, సుధాకర్, నగేష్ తదితరులున్నారు.

ఆదర్శ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలన

- భోజనం చేసిన ఎంపీడీవో



విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ మధ్యాహ్న భోజనాన్ని సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వం 40శాతం మెస్ చార్జీలను పెంచిన తరువాత విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్న తలంపుతో అధికారులు ఏదో ఒక పాఠశాలను ప్రతిరోజు సందర్శిస్తూ కార్మికులకు తగన సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఆదర్శ పాఠశాల స్టాక్ నిలువలను పరిశీలించడమే కాకుండా, విద్యార్థులకు అందిస్తున్న భోజనం ఆయన స్వయంగా విద్యార్థులతో కూర్చొని భోజనం చేశారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ హైదర్, పాఠశాల విద్యార్థులు భోజనం చేశారు.

ప్రకృతి వైపరీత్యాల సమయంలో జాగ్రత్తలు పాటించాలి

- మద్నూర్ ఫైర్ ఆఫీసర్ రాజేందర్

నవతెలంగాణ-జుక్కల్

ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మద్నూర్ ఫైర్ ఆఫీసర్ రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పెద్దఎడ్గి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, ఎంపీయుపిఎస్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి డెమోను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రకృతి వైపరీత్యాలు అతివృష్టి, అనావృష్టి, భూకంపాలు పెద్దపెద్ద అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు పిల్లలు తమ ఇంటిలోకి పెద్దవారికి సమస్యల గురించి వాటిని కాపాడుకోవడానికి జాగ్రత్తలు వహించడానికి ఎలా జాగ్రత్తలు పాటించాలో అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థులతో లిక్విడ్ గ్యాస్ సిలిండర్ వలన అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలా కాపాడుకోవాలో తెలియజేశారు. అదేవిధంగా ఫైర్‌ను ఎలా కంట్రోల్ చేయాలో విద్యార్థులకు ప్రయోగాత్మకంగా నిర్వహణ చేసిన విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలో ప్రత్యక్షంగా విద్యార్థులకు మద్నూర్ ఫైర్ స్టేషన్ అధికారులు కార్యక్రమంలో డెమో నిర్వహించారు. ఉదాహరణకు ఇంట్లో వాడే గ్యాస్ సిలిండర్ అగ్ని సమస్య ఏర్పడినప్పుడు పచ్చిబట్టతో కప్పివేయాలని దానికి నాలుగు రకాలుగా ఆర్పి వేయడానికి అవకాశాలున్నాయని, ఆక్సిజన్ ముఖ్యమైన పాత్ర వహిస్తుందని ముందుగా ఆక్సిజన్ నియంత్రణ చేస్తే అగ్నిని నివారించవచ్చునని తెలిపారు. వాటిని ప్రత్యక్షంగా చూపించి విద్యార్థులతో కూడా ప్రయోగాత్మకంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యక్షంగా వారి చేతులతోనే మంటలను ఆర్పేందుకు అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ ఫైర్ స్టేషన్ అధికారులు, జిల్లా పరిషత్, ఎంపియుపిఎస్ పెద్దఎడ్గి ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రకృతి వైపరీత్యాల గురించి అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన పలువురు

నవతెలంగాణ-బోధన్

గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని సోమవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జేసీ)లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీరామానుజన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు గణితంలో క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో ప్రథమ స్థానంలో నిలిచిన కే పవన్, గ్రూపు ద్వితీయ స్థానంలో కే మనీషా గ్రూపులు విజేతలుగా నిలిచారు. ఉర్దూ మీడియం విభాగంలో ప్రథమ స్థానంలో అస్రా ఫాతిమా గ్రూపు ద్వితీయ స్థానంలో, ముజామిల్ గ్రూపు విజేతలుగా నిలిచారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, గణిత ఉపాధ్యాయులు శ్రీకృష్ణ, నగేష్ బాబు, ఫర్జానా భాను, ఖైరాన్, నాయక్వాడి కిషన్, నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని రెంజల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం తమ పాఠశాలకు గర్వకారణమని పాఠశాల ప్రిన్సిపాల్ ఫిరోజ్ హైదర్ స్పష్టం చేశారు. సోమవారం ఇంటర్ విద్యార్థిని బి.వైష్ణవి నెట్‌బాల్ క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా, సీఎం కప్ జిల్లా స్థాయిలో పదవ తరగతి చదువుతున్న మాలతి అత్యంత ప్రతిభను కనబరిచి వెయిట్ లిఫ్టింగ్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే పాఠశాలకు గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరగడంతో పాటు చదువులలో ముందుంటారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ అత్యవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తం, గంగాధర్, ప్రవీణ్, శంకర్, సలావుద్దీన్, ప్రతాప్, రాజేందర్, రాధా, స్వప్న, ఇంతియాజ్, జబీరియా, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, భానుచందర్, కృష్ణ, సౌమ్య, శాంతి, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

పీజేఆర్ స్ఫూర్తి కళాశాలలో ఉద్యోగమేళా

- హాజరైన 150 మంది అభ్యర్థులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పీజేఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో టాస్క్ తెలంగాణ అకాడమీ స్కిల్స్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో సోమవారం హెటిరో డ్రగ్స్ సంస్థ వారు ఉద్యోగమేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 150 మంది అర్హతగల అభ్యర్థులు పాల్గొన్నారు. వీరికి ఆన్లైన్ టెస్టు నిర్వహించారు. ఆన్‌లైన్ టెస్ట్ ఎంపికైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దాదాపు 73 మంది అభ్యర్థులను సంస్థ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పీజేఆర్ కళాశాల చైర్మన్ కేశిరెడ్డి గురువేందర్రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలలో నిర్వహించిన ఉద్యోగమేళా ఇంతగా విజయవంతం కావడం ఆనందించదగిన విషయమని తెలిపారు. సుమారు 73 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక కావటం గర్వించదగిన విషయమన్నారు. ఇంకా మునుముందు కాలంలో పీజేఆర్ స్ఫూర్తి కళాశాలలో ఫార్మారంగం, ఐటి రంగంలోనూ, ఉద్యోగాల కోసం ఉద్యోగమేళాను భవిష్యత్‌లో కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, టాస్క్ రిలేషన్ ఆఫీసర్ శ్రీనాథ్‌రెడ్డి, హెటిరో డ్రగ్స్ సంస్థ ప్రతినిధి ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



టాస్క్ తెలంగాణ అకాడమీ స్కిల్స్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

వినియోగదారుల హక్కులపై చిత్రలేఖన పోటీలు

నవతెలంగాణ-సదాశివనగర్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మరావుపేటలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వినియోగదారుల హక్కులు, సురక్షిత సాధనాలు అనే అంశంపై చిత్రలేఖన పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి యోసఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వస్తువులు కొనేటప్పుడు వారి హక్కులను తెలుసుకోవడం వలన నాణ్యమైన వస్తువుల వినియోగం జరుగుతుందని తెలిపారు. ప్రతి వినియోగదారుడు క్వాలిటీతో ఉన్న వస్తువులనే వాడడం మంచిదని పేర్కొన్నారు. విద్యార్థులు, వినియోగదారుల హక్కులు నాణ్యతా ప్రమాణాల గురించి తెలుసుకొని ప్రతి ఒక్కరికీ వివరించి చైతన్యవంతం చేయాలని సూచించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ క్లబ్ మెంటార్ కృష్ణకర్‌రావు, ఉపాధ్యాయులు నరేందర్, జైపాల్‌రెడ్డి, జాస్మిన్, చిన్నయ్య, కే రాజు, అన్వర్, దయానంద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



చిత్రలేఖలను చూపిస్తున్న విద్యార్థులు

వరి నారు కొనలు తుంచి నాటు వేయాలి

- ఏఈఓ ప్రశాంత్ కుమార్



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

రైతులు పంట పొలంలో వరి నాటు వేసే సమయంలో వరి నారు కొనలు తుంచి నాటువేయాలని ఏఈఓ ప్రశాంత్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని వదలపర్తి గ్రామంలో నాటు వేస్తున్న వరి పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు నాటు వేసే సమయంలో నారు కొనలు తుంచి నాటు వేయడం ద్వారా మోగి పురుగు, కాండం తొలుచు పురుగు, రెక్కల పురుగు, వరి నారుపై పెట్టిన గుడ్లు నాశనమై మోగి పురుగు ఉధృతిని ప్రధాన మడిలో విస్తరించకుండా చాలావరకు తగ్గించవచ్చునని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వన్నెల్ దాస్ శ్రీనివాస్ ఎన్నిక

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన డాక్టర్ల వన్నెల్ దాస్ శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పి.శ్రవణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బి.హరి శంకర్‌ను నిజామాబాద్ పద్మశాలి ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ తరపున సోమవారం శు భాకాంక్షలు తెలిపారు. సంఘ సభ్యులు చౌటి భూమేశ్వర్, అధ్యక్షులు క్యాతం జగన్మోహన్, ప్రధాన కార్యదర్శి రుద్ర గణపతి, అసోసియేట్ అధ్యక్షులు కూరపాటి వెంకటి కోశాధికారి చౌటి భోజ దాస్, చౌకి వరప్రసాద్, బాస దేవిదాస్ ఉన్నారు.

మహిపాల్ నాయక్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్ వాయి మండలంలోని గుట్ట కింద తండాకు చెందిన గిరిజన నాయకులు, యూత్ కాంగ్రెస్ యువజన నాయకులు లౌడ్యా మహిపాల్ నాయక్ జన్మదినం సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అధ్వర్యంలో శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో ఈ రూరల్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మజి నరేష్ , వినోద్, శ్రీనివాస్, ఆకాష్ తోపాటు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్‌రాజీవ్‌గాంధీ హనుమంతు
- ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

నవతెలంగాణ-విలేకరుల బృందం

నిజామాబాద్ సిటీ:ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 148 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ఇంచార్జి డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్, అధికారులు

ఎంఈఓపై చర్యలు తీసుకోండి

జక్రాన్‌పల్లి:మండల విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కి వినతిపత్రం అందించినట్టు పిడిఎస్‌యు ఏరియా అధ్యక్షులు అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె కారణంగా విద్యార్థులకు పాఠాలు బోధించడం లేదన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకోవడానికి పిడిఎస్‌యు బృందంగా కస్తూర్బా గాంధీ పాఠశాలకు వెళితే అక్కడ ఉన్న సిబ్బంది పిల్లలతో మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదన్నారు. నా ఆజ్ఞ లేకుండా ఎవరు రావద్దు అనే విధంగా వ్యవహరించారని, విద్యార్థి నాయకులు ఎన్ని సార్లు ఫోన్ చేసిన దానికి స్పందించలేదని తెలిపారు. పిల్లల సమస్యలు, ఇబ్బందులు కూడా పట్టించుకోలేని స్థాయిలో ఎంఈఓ ఉన్నారని అన్నారు. విద్యార్థి హక్కులను కాలరాస్తున్న ఎంఈఓపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు ఆర్మూర్ కార్యదర్శి నిఖిల్, నాయకులు వినోద్, బీరుగొండ, తదితరులు పాల్గొన్నారు.

ఓడ్యాట్‌పల్లిలో ఆశ వర్కర్ల పోస్టులు భర్తీ చేయండి

నిజామాబాద్ సిటీ:ఓడాటిపల్లిలో ఆశ వర్కర్ల పోస్టులు భర్తీ చేయాలి ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ అన్నారు. మాక్లూర్ మండలం ఒడ్యాట్‌పల్లి గ్రామంలో రెండు ఆశ వర్కర్లు పోస్టులను భర్తీ చేయాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కి అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ 15 సంవత్సరాలనుండి ఓడ్యాట్‌ల్లిలో రెండు ఆశా వర్కర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అవి భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎప్టియు జిల్లా ఉపాధ్యక్షులు శివరాజ్ జిల్లా నాయకులు సురేష్ పాల్గొన్నారు.

సిండికేట్ కల్లు వ్యాపారంపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ సిటీ:నిజామాబాద్ నగరంలో సిండికేట్ కల్లు వ్యాపారంపై చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షుడు పి. వరదయ్య అన్నారు. నిజామాబాద్ నగరంలో 1,2 కల్లు గీత కార్మిక సొసైటీలు సిండికేట్ అయి కల్లు వ్యాపారం చేస్తున్నారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షుడు పి వరదయ్య విలేకరులతో మాట్లాడారు. సహకార శాఖ నిబంధనలకు, ఎక్సైజ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం నడుస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గు చేటని అన్నారు. నగరంలో కృత్రిమ కల్తీ కల్లు ఏరులై పారుతున్న ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మాదకద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ చేయాలని ప్రభుత్వం చెబుతున్న అధికారులు స్పందించడం లేదని తెలిపారు. నగరంలో జరుగుతున్న సిండికేట్ కల్లు వ్యాపారం పై, కృత్రిమ, కల్తీ కల్లు వ్యాపారంపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బి బాస్కర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి, దుడ్డు గంగాధర్, ఐఎఫ్‌టీయు జిల్లా ఉపాధ్యక్షుడు శివ రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

క్యాంపుకోసం ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-ముప్కాల్

కబడ్డీ బాలుర క్రీడాకారుల శిక్షణకాలం (క్యాంపు) కోసం ఎన్ఆర్ఐ ఏలేటి సంతోష్ కుమార్, ఏలేటి గంగారెడ్డి తమవంతు సహకారం అందిస్తూ సోమవారం రూ.10 వేల రూపాయలను (వేర్వేరుగా) జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేలా సహాయం అందించినందుకు వారికి ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ తరపున శాలువాతో సత్కరిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నెల 27 నుంచి 30 తేదీ వరకు జనగామ జిల్లా కేంద్రంలో జరిగే జూనియర్ అండర్-20 బాలుర ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు సెలెక్షన్స్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బుస్సాపూర్ గ్రామ వాస్తవ్యులు ఆర్గుమిది వెంకటేష్, బి.సునీల్, ముస్కు శ్రీనివాస్, సునీల్, రమేష్, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

అంగన్వాడీ సెంటర్లు తనిఖీ

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ సెంటర్లను సోమవారం ఎంపిడిఓ బాలకృష్ణ తనిఖీ చేశారు. ఈసందర్భంగా అయన భేల్య తండాలోని సెంటర్లో అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని తనిఖీ చేశారు. స్టాకు వివరాల రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతిరోజు విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై దృష్టి పెట్టాలని సూచించారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్‌కు ఎంపికైన కోనసముందర్ విద్యార్థిని



విద్యార్థిని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతికి చెందిన పి.సాహిత్య సీఎంకప్ నెట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మధుపాల్ తెలిపారు. నిజామాబాద్‌లోని నాగారం స్టేడియంలో జరిగిన టోర్నమెంట్‌లో అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి నెట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 30,31, జనవరి 1,2 తేదీల్లో మహబూబ్ నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో సాహిత్య పాల్గొంటుందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రమేష్ తెలిపారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సాహిత్యను పలువురు అభినందించారు. మంచి ప్రతిభను ప్రదర్శించి పాఠశాలకు, గ్రామానికి, ఉపాధ్యాయులకు పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కంతి సాయన్న, పోతన్నంకంటి రాజ గంగారం, భూమయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల సభ్యులు నస్రిన్ బేగం, మౌనిక, మమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంఘాల అదనపు గది నిర్మాణాలకు భూమిపూజ




భూమిపూజలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని దోంచంద గ్రామానికి చెందిన గోనెరెడ్డి కాపు సంఘం అదనపు గది నిర్మాణానికి 10 లక్షల రూపాయలు, మాదిగ సంఘం అదనపు గది నిర్మాణానికి 4 లక్షల రూపాయలు ఎస్డీఎఫ్ ద్వారా నిధులు రావడంతో సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... ఎస్డీఎఫ్ నిధుల మంజూరుకు కృషిచేసిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ల శివ కుమార్, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ రవి రెడ్డి, నాయకులు ఆశిరెడ్డి హన్మంత్ రెడ్డి, చిన్నోళ్ళ లింగారెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాంభవి హైస్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ -బాల్కొండ

క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం శాంభవి హైస్కూల్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే ఆటలు, సాంస్కృతిక కార్యక్రమలు , ఉపాధ్యాయులకు మ్యూజికల్ చైర్ నిర్వహించారు. విద్యార్థులు శాంతాక్లాస్ రూపాలలో అలరించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు, కరెస్పాండంట్ రవీన్ ప్రసాద్, ప్రిన్సిపాల్ ఇంద్రాణి , వైస్ ప్రిన్సిపాల్ మంజుల , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కాలువలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ప్రమాదవశాత్తు కాలువలో పడి ఓ యువకుడు మృతిచెందాడు. గట్టు మధు(20) సంవత్సరాలు ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి కల్లు తాగడంకోసం వెళ్లాడు. రాత్రి 10 గంటలకు ఇంటికి వచ్చి మళ్లీ కళ్ళు తాగడానికి రాత్రి 01.30 గంటలకు వెళ్లాడు. చంద్రశేఖర్ కాలనీలోగల పండరీపురి చాయ్ సెంటర్ పక్కన గల కాలువలో ప్రమాదవశాత్తు పడి తలకు గాయం కావడం వల్ల, కాలువలో మునిగి శ్వాస ఆడక చనిపోయాడు. సెంట్రింగ్ పని చేస్తూ ఉంటాడు మృతుని తల్లి గట్టు లక్ష్మి దరఖాస్తు ఇవ్వగా రూరల్ ఎస్సై ఆరిఫ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు

- సిఐ భిక్షపతి
- బాధితులకు ఊరట

నవతెలంగాణ- ధర్పల్లి

నాలుగు రోజులక్రిత మండల కేంద్రంలో ఓవివాహ కార్యక్రమంలో డీజే వద్ద జరిగిన ఘర్షణ సంఘటన ధర్పల్లి సిఐ భిక్షపతి సీరియస్‌గా తీసుకున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, మధ్యవర్తులకు తావు లేకుండ చేయడంతో బాధితులకు బాసటగా నిలిచి న్యాయం వైపు అడుగేస్తున్న సిఐ తీరుతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కొందరిని కాపాడే ప్రయత్నం చేస్తున్నవారి మధ్యవర్తులు ఆశలు అడియాశలు అయ్యాయని గ్రామంలో చర్చ కొనసాగుతుంది . గొడవకు సంబంధించిన వివరాలను ఎస్ఐ రామకృష్ణకు వివరణ కోరగా గొడవకు బాధ్యులైన వారిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అందులోని కైఫ్, ఫ్రాన్సిస్ అర్షద్ అనే ముగ్గురిని అదుపులో తీసుకుని విచారిస్తున్నామని అన్నారు. ఫిర్యాదులో మరికొందరు ఉన్నారని వారిని త్వరలో అదుపులో తీసుకొని కోర్టుకు హాజరు పరుస్తామని అన్నారు. ఈ గొడవలో అమాయకుడైన కస్తూరి రాకేష్ కాలు విరిగి జిల్లాకేంద్రంలోని ఓప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బాధితులు కోరుతున్నారు .

ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో గణిత దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణ శివారులోగల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో గణిత దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మానస గణేష్ గణితవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు అసాధారణ ప్రతిభను కలిగి ఉన్నారని, వారిలో సృజనాత్మకతను వెలికి తీయడానికి మా పాఠశాల యాజమాన్యం సర్వదా కృషి చేస్తుందని అన్నారు. పిల్లలు మరెన్నో ప్రయోజనాత్మక పరికరాలను తయారుచేసేలా ప్రోత్సహిస్తామని, వారి బంగారు భవిష్యత్తుకు ఎల్లవేళలా కృషి చేస్తామని ఆయన వివరించారు. తదనంతరం విద్యార్థులు వారి నైపుణ్యంతో తయారుచేసిన గణిత ప్రాజెక్ట్ వర్క్‌లో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల పరిపాలన అధికారి పద్మ పాల్గొని ప్రాజెక్టులను వాటి ఉపయోగాల గురించి విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిల్లలకు క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగు నీటి పైపుల లీకేజీ పట్టించుకునే వారేరి

నవతెలంగాణ-ధర్పల్లి

తండాలో పైపుల లీకేజితో నీరు రోడ్లపై పారుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని డిబి తండాలో తాగునీరు తండాలోని ప్రధాన రోడ్లపై పారడంతో రోడ్లు గుంతలుగా మారుతున్నాయని, ద్విచక్ర వాహన దారులు కింద పడి గాయపడుతున్నారని తండావాసులు తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్తుండగా ఇటీవల ఓద్విచక్ర వాహనదారుడు వెళ్లే క్రమంలో విద్యార్థులపై బురద పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో సర్పంచులు లేక అధికారులు రాక ఎవరికీ చెప్పుకోవాలో అర్థం అవడం లేదని తండావాసులు ఆవేదన వెక్తం చేస్తున్నారు . అధికారులు ఇప్పటికైనా స్పందించి పైపులను లీకేజి లేకుండా చూడాలని తండా వాసులు కోరుతున్నారు. తాగు నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు.



పైప్‌లైన్ లీకేజీతో వృథాగా పోతున్న నీరు

రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నర్సయ్య తెలంగాణ రాష్ట్రం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిరాయత్ నగర్ ఉపాధ్యాయ బృందం సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు హెప్సీబా, రాజు, సదియా తబస్సుమ్, అదీబా తహ్నియత్, పీఆర్టీయు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మీ నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులను సన్మానించిన శ్రీ భాషిత విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలకు చెందిన విద్యార్థులు సోమవారం జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా ఆలూరు గ్రామానికి వెళ్లి పంట పొలాలను సందర్శించి రైతులకు సన్మానించారు. ఈ సందర్శనలో రైతులు కష్టపడి పంటలను పండించే విధానం, వ్యవసాయానికి సంబంధించిన అనేక సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రత్యక్షంగా రైతులతో మమేకమై వారి పనులను గమనించారు. సాగు పద్ధతులు, సమకాలీన వ్యవసాయ గురించి తెలుసుకున్నారు. అగ్రికల్చర్ ఆఫీసర్ వసుధం వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ వ్యవసాయ ముఖ్య ప్రాధాన్యత, రైతుల కృషిని తెలుసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రైతును సన్మానిస్తునన విద్యార్థులు

ఎడ్లబండితో విద్యార్థుల ర్యాలీ...

రైతే దేశానికి రాజు అని దేశానికి వెన్నుముకగ పనిచేస్తున్న రైతును మనమందరం గుర్తించాలని శ్రీ సాయి సూర్య స్కూల్ ప్రిన్సిపాల్ గోవర్ధనా రాణి అన్నారు.

కింది బజారులోని శ్రీ సాయి సూర్య స్కూల్ ఆధ్వర్యంలో ఫార్మర్స్‌డే సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిన్సిపాల్ గోవర్ధనా రాణి మాట్లాడుతూ రైతు పడే కష్టం, మన వృధా చేస్తున్న ఆహారం గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఫార్మర్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎడ్లబండితో ర్యాలీ తీయడం ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమంలో కరస్పాండెంట్ బొప్పెన గంగాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు గోవర్ధన రాణి, విద్యార్థులు ఉన్నారు.

విద్యుత్ ఘాతంతో ఒకరు మృతి

నవతెలంగాణ-మోర్తాడ్



సురేష్ మృతదేహం

మండలంలోని దొనకల్ గ్రామంలో శనివారం జరిగిన విద్యుత్ ఘాతంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై విక్రం తెలిపారు. తీగల పెద్ద మల్లేష్ వ్యవసాయ క్షేత్రానికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికుడైన ఒళ్లెం సురేష్(32) ను ఫీజు పెట్టడానికి పిలిపించాడు. ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్ తొలగించకుండానే ఫీజు పెట్టే ప్రయత్నం చేయడంతో విద్యుత్‌షాక్ తగిలి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భార్య వల్లెం రాజమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

కాపర్ కాయిల్స్ చోరీ

నవతెలంగాణ-ముప్కాల్

ఆదివారం అర్ధరాత్రి సమయంలో మండలంలోని నల్లూరు గ్రామ శివారులోని లక్ష్మి కెనాల్ పక్కన నారాయణ వ్యవసాయ భూమి ఉంది. ఈ వ్యవసాయ భూమికి అతి సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుండి కాపర్ కాయిల్స్, ఆయిల్ ను గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మండల ఇరిగేషన్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ వి.రజినీకాంత్ తెలిపారు..

పీవీ నరసింహారావు వర్ధంతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

భారత దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా సోమవారం బోర్గం పి చౌరస్తాలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంగం అధ్యక్షులు కిరణ్ దేశ్ముఖ్, సభ్యులు లక్ష్మి నారాయణ భరద్వాజ్, అప్పాలా కిష్టయ్య, కోస్లే చంద్రశేఖర్, రామ్మోహన్ రావు, మదన్ దీక్షితులు, అమరేశ్వర్ కలిసి పివి నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కిరణ్ దేశ్ముఖ్ మాట్లాడుతూ.. మన బ్రాహ్మణులూ గర్వించదగ్గ మహనీయుడు, అపర చాణక్యుడు, బహు భాషా కోవిదుడు, ఆర్థిక కౌటిల్యుడు, మన పీవీ నరసింహారావుని కొనియాడారు. వారి ఆశయసాధనలో మనం అందరం ముందుకు పోవాలని తెలియజేశారు.

స్పోర్ట్స్ ప్లేయర్ల పట్ల నిర్లక్ష్యం సరైంది కాదు


- తమిళనాడులో జరిగే సౌత్ జోన్ గేమ్స్‌కు టీయూ ఖోఖోటీంను పంపించాలి
- పిడిఎస్‌యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈనెల 27 నుండి తమిళనాడులో నిర్వహించే సౌత్ జోన్ ఖోఖో (పురుషుల) గేమ్స్ ఉన్నాయని, వాటికి తెలంగాణ యూనివర్సిటీ నుంచి ఖో ఖో టీం ను పంపించాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ యూనివర్సిటీ అడ్మిన్ బిల్డింగ్‌లో ధర్నా నిర్వహించి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 27 నుంచి తమిళనాడులో ఖోఖో పురుషుల సౌత్ జోన్ పోటీలు ఉన్నాయని, ఇప్పటి వరకూ కూడా దానికి సంబంధించిన ప్రక్రియ మొదలు పెట్టలేదని అన్నారు. ఖోఖోకు అన్ని యూనివర్సిటీల నుండి టీంలను పంపిస్తున్నారు కానీ తెలంగాణ యూనివర్సిటీ నుంచి పంపడం లేదని తెలిపారు. స్పోర్ట్స్ ప్లేయర్లకు యూనివర్సిటీ అధికారులు ఎంకరేజ్ చేయడం లేదని, విద్యార్థులు కట్టే ఫీజులలో స్పోర్ట్స్ కు ప్రత్యేకంగా కడుతున్నారని, వారి డబ్బులను వారికి కూడా కేటాయించడం లేదని తెలిపారు. స్పోర్ట్స్ విద్యార్థులను సౌత్ జోన్ గేమ్స్ పంపించాలని కోరారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు రవీందర్,అక్షయ్, నరేష్,, నరేష్, సుదీర్, ఖోఖో ప్లేయర్లు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

నవతెలంగాణ-ముప్కాల్



మండలంలోని రెంజర్ల గ్రామానికి చెందిన సయ్యద్ సమీర్ (21) ఈ నెల 19న సినిమా చూడటానికి నిజామాబాద్ కు వెళ్తున్నాని చెప్పి తిరిగిరాలేదు. దీంతో సోమవారం సమీర్ తల్లి సయ్యద్ హమీదా పోలీసు స్టేషన్లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.రజినీకాంత్ తెలిపారు. తన కొడుకు గురించి చుట్టు పక్కల వారి ఇండ్లలో, బంధువుల ఇండ్లలో వెతికినా అంచుకి లభించకపోవడంతో పిర్యాదు చేశారని అన్నారు.

ఎస్ఐకి సన్మానం



ఎస్ఐని సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ ఎస్ఐ సుధాకర్‌ను బీజేపీ మండల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు మాసుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రాములు, మండల ప్రధాన కార్యదర్శి వడ్ల రామచందర్, మంగలి నవీన్ కుమార్, బీజేవైఎం జిల్లా నాయకులు కుమ్మరి శ్రీకాంత్, యువ నాయకులు బొల్లారం క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు హాజరు కావాలి



నవతెలంగాణ-ఎడపల్లి

25న క్రిస్మస్ పండగ శుభ సందర్భంగా క్రిస్మస్ వేడుకలకు హాజరుకావాలని బెతానియా చర్చ్ పాస్టర్ తిమోతి రాజు, బిజెపి మండల సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ (అన్నాసేట్)ను మర్యాద పూర్వకంగా కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనాలని గ్రీటింగ్ కార్డు సోమవారం అందజేసి ఆహ్వానించారు. చర్చ్ సభ్యులు అజయ్, నాగభూషణ్, ప్రవీణ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్‌గౌడ్ తదితరులున్నారు.

నాణ్యమైన వైద్య సేవలందించాలి

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు
- ఆస్పత్రిలో అంబులెన్స్‌ను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే



పెద్దకొడప్‌గల్ : అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



పిట్లం : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/పిట్లం/జుక్కల్

రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్‌ను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రోగులు అంబులెన్స్ సేవలను ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఆసుపత్రి సిబ్బంది రోగులకు శక్తిమేరకు ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే ఒక ఇన్చార్జి డాక్టర్ ఉన్నాడని ఎమ్మెల్యేకు తెలిపారు. మారుమూల ప్రాంతమైన పెద్దకొడప్‌గల్ ఆసుపత్రిలో ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా ఆసుపత్రిలో నీళ్ల సమస్య పరిష్కారానికి ఒక బోర్ వేయాలని, ప్రహరి గోడను నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరలోనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లప్ప పటేల్, అహ్మద్, మొగులాగౌడ్, సంతోష్, బస్వరాజ్ దేశాయ్, నాగ్‌నాథ్ పటేల్, జిన్నా రాములు, శంకర్, రషీద్, పండరి తదితరులు పాల్గొన్నారు.

శాంతి, ప్రేమానురాగాల దిక్సూచి 'బైబిల్'..

పిట్లం : శాంతి, ప్రేమానురాగాల దిక్సూచి బైబిల్ గ్రంథమని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ అధికారికంగా నియోజకవర్గస్థాయి క్రిస్మస్ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ శాంతి సమన్వయంతో మెలగాలని, ఇతరులపై ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. క్రైస్తవ మిషనరీలు వెనుకబడిన, దళిత కులాల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడ్డాయని అన్నారు. సృష్టికి మూలం ఏసుక్రీస్తు అని వివరించారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు పలువురు అధికారులకు, నాయకులకు పాస్టర్ల యూనియన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ చందర్ నాయక్, బాన్సువాడ డివిజనల్ సబ్ కలెక్టర్ కిరణ్మయి, మండల ప్రత్యేక అధికారి వామన్ రావు, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో కమలాకర్, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, సింగిల్ విండో చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంస్థల అధ్యక్ష, కార్యదర్శులు నియోజకవర్గస్థాయి పాస్టర్లు, క్రీస్తు బిడ్డలు పాల్గొన్నారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

జుక్కల్ : మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించిన శుభకార్యాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. మండలంలోని పడంపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త నిర్మించిన నూతన గృహం ప్రవేశం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ మాజీ సొసైటీ చైర్మన్ రాజు పటేల్, గ్రామస్తులు సంతోష్ చెట్టినాడే, బస్వంత్, పావుడే బస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాద పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంతోష్ శర్మ



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా న్యాయవాద పరిషత్ ఎన్నికలను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. భిక్కనూర్ మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన యువ న్యాయవాది సంతోష్ శర్మను జిల్లా న్యాయవాద పరిషత్ ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర న్యాయవాద పరిషత్ అధ్యక్షుని ఆదేశాల మేరకు రాష్ట్ర కోశాధికారి మంగులాలు సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది బి.దామోదర్‌రెడ్డి, కోశాధికారిగా గంగరాజు, సెక్రటరీగా భార్గవ్ చంద్ర భూపాల్, వైస్ ప్రెసిడెంట్స్‌గా సందీప్ రెడ్డి, మనోజ్ రాథోడ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ శర్మ మాట్లాడుతూ.. న్యాయవాదుల సంక్షేమం కోసం, ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించడానికి తన వంతు కృషి చేసి జిల్లా న్యాయవాద పరిషత్‌కు పేరు తెస్తానన్నారు.

28న ఇసుక డంపుల వేలంపాట

- డోంగ్లి తహసీల్దార్ రేణుక చౌహాన్

నవతెలంగాణ-మద్నూర్

అక్రమంగా డంప్ చేసిన ఇసుకను ఈనెల 21న డోంగ్లి గిరిధర్ సీజ్ చేశారు. దాదాపు 15 నుంచి 20 ట్రాక్టర్ల ఇసుకను ఈనెల 28న వేలంపాట వేసేందుకు డోంగ్లి తహసీల్దార్ రేణుక చౌహాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిర్పూర్, టాక్లి గ్రామ శివారు పరిధిలో అక్రమ ఇసుక డంపులను సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. వాటికి ఈనెల 28న ఉదయం 11:30 గంటలకు డోంగ్లి తహసీల్దార్ కార్యాలయంలో వేలంపాట వేస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఇసుక అవసరం గల వ్యక్తులు వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

అక్రమ ఇసుక డంప్ స్వాధీనం



నవతెలంగాణ-పొతంగల్

మండలం లోని కొడిచర్ల గ్రామంలో మంజీరా వాగుకు వెళ్లేదారి దగ్గర పెట్రోలింగ్ బృందం అక్రమంగా డంపు చేసిన 50 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను గుర్తించి సోమవారం సీజ్ చేశారు. ప్రభుత్వం వారి ఆధీనంలోకి తీసుకున్నారని తహసీల్దార్ జె.మల్లయ్య తెలిపారు. డంపు చేసిన ఇసుకను, ప్రభుత్వ పనులకు అనగా నేషనల్ హైవే వారికి అనుమతులు ఇచ్చి, సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.

రైతు నేస్తం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

- ఏవో రాజు

నవతెలంగాణ-మద్నూర్

ప్రతి వారం నిర్వహించే రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ మండల రైతులు సద్వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో వరి కొయ్యలు కాల్చడంపై వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని మండల రైతులు మండల కేంద్రంలోని రైతు వేదికకు సకాలంలో హాజరై రైతు నేస్తంలో పాల్గొనాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి వారం రైతు నేస్తం కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దీనిని ప్రతి రైతు సద్వినియోగం పరుచుకుంటే వ్యవసాయ సాగుపైన అవగాహన కలుగుతుందని ఆయన తెలిపారు.

మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన ఎమ్మెల్యే



రత్నాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గాంధారి

మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు తానాజీరావు తల్లి రత్నబాయి గత బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మాజీ జడ్పిటిసి సభ్యుడు తానాజీరావును సోమవారం పరామర్శించారు. రత్న బాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-సదాశివనగర్

బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తూ పార్లమెంట్‌లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితి సైతం అంబేద్కర్ ప్రపంచంలోనే మహా మేధావిని గుర్తించి ఆయన జయంతిని ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించిందన్నారు. అలాంటి మహామేధావి అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి భారతదేశ అస్థిత్వాన్ని పోగొట్టారని, అందువల్ల అమిత్‌షా దేశ ప్రజలందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని, మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బాలరాజు, రాజు, శ్యామ్, నవీన్, రాజు, గ్రామపెద్దలు అయిండ్ల పర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే త్వరగా పూర్తి చేయాలి

- సర్వేను పరిశీలించిన ఎంపీడీఓ రాజేశ్వర్



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-వర్ని

గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీఓ రాజేశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని శాంకోరా, జాలాల్‌పూర్, జాకోరా గ్రామాలలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ సర్వేను ఈ నెల 31 వరకు పూర్తిగా తప్పులు లేకుండా చేయాలని కార్యదర్శులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మారుతి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బోధన్

క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో గల సీఎస్ఐ చర్చిలో క్రైస్తవులకు క్రైస్తవ మత పెద్దలు 175 మందికి నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవరండ్ ప్రభాకర్, చర్చి అధ్యక్షుడు జ్యోతిరాజ్, కార్యదర్శి ఎడ్వర్డ్, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కనువిప్పు కలగాలి

- సమగ్ర శిక్ష ఉద్యోగుల మహాయజ్ఞం



మహాయజ్ఞంలో పాల్గొన్న ఉద్యోగులు

నవతెలంగాణ-కామారెడ్డి

సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం 14వ రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. అందులో భాగంగా తమ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కనువిప్పు కలిగేలా తమ రెగ్యులేషన్స్ సాధనకై మహా యజ్ఞం నిర్వహించినట్టు జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండలో సీఎం హామీ ఇచ్చిన మహా యజ్ఞం ద్వారా పంచభూతాల సాక్షిగా గుర్తుకు వచ్చేలా చేసి తమను రెగ్యులర్ చేయాలని కోరారు. అప్పటివరకు పేస్కేలు అమలు చేయాలని కోరుతున్నామన్నారు. వందరోజుల గ్యారెంటీ ఏమైందని, ఇప్పటికీ సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వం ప్రజా పాలనలో ఆడపడుచులు రోడ్లమీద ఎక్కి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా న్యాయం జరిగేది ఎప్పుడని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. లక్షల మంది విద్యార్థులు విద్యా, భోజనానికి దూరమై, విద్యా వ్యవస్థ ఆగిపోయిన ప్రభుత్వం పట్టించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే బోధన, ఇతర పనులు ఆగిపోయాయని, ఎంఈఓ కార్యాలయాలకు తాళాలు పడ్డాయని, భవిత సెంటర్లు బంద్ అయ్యాయని, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే కేజీబీవీ నాన్ టీచింగ్ వాళ్లను వస్తే విద్యార్థులను ఇంటికి పంపించి డిఇఓకు తాళాలు ఇస్తామని, విద్యార్థుల పట్ల, కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న వైఖరి సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి, నాయకులు రాములు, సంతోష్‌రెడ్డి, శైలజ, దామోదర్, వీణ, సాయిలు, లావణ్య, శ్రీను, స్వప్న, మాధవి, రాధికా, కళ్యాణ్, దినేష్, లింగం, కృష్ణ 500 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు రూ.4వేలు పెన్షన్ ఇవ్వాలి

- తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ డిమాండ్



ర్యాలీలో పాల్గొన్న బీడీ కార్మికులు, యూనియన్ నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

షరతులు లేకుండా బీడీ కార్మికులకు నాలుగు వేల పెన్షన్ అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద గల సిఎస్ఐ ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించిన అనంతరం బీడీ కార్మికులతో భారీ ప్రదర్శనతో కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేశ్వర్ అధ్యక్షత వహించగా ఈ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ హాజరై మాట్లాడుతూ.. 2023 సంవత్సరంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీడీ కార్మికులకు ఇస్తున్న జీవన భృతి పెన్షన్ 2016 రూపాయల నుంచి చేయూత పథకం ద్వారా నాలుగు వేల రూపాయలు పెంచి ఇస్తామని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్ ఇస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయినప్పటికీ ఎన్నికల హామీని అమలు చేయకపోవడం కార్మికులను నిరాశ పరిచిందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేయూత పథకం ద్వారా జీవన భృతి పెన్షన్ ప్రతినెల రూ.4 వేల చొప్పున అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేయూత పథకం ద్వారా బీడీ పరిశ్రమలో గల బీడీలు చుట్టే కార్మికులకు, బీడీ ప్యాకర్లకు నెలసరి జీతాల ఉద్యోగులందరికీ చేయూత పథకం ద్వారా ప్రతి ఒక్కరికి పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఈ డిమాండ్ సాధనకు వేలాది మంది బీడీ కార్మికులతో ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటి, కామారెడ్డి బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రకాష్, బాలరాజు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు జి.సురేష్, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సాయగౌడ్, సాయికుమార్, మురళి, గంగారాం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

స్థల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని తాగునీటి ట్యాంకు స్థల సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హామీనిచ్చారని గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు సోమవారం తెలిపారు. గ్రామ సమీపంలోని 17వ సర్వే నెంబర్‌లో గత పది దశాబ్దాల క్రితం ట్యాంక్ నిర్మాణం చేపట్టి గ్రామస్తులకు తాగునీరు అందిస్తుండగా కొందరు తమ స్థలమంటూ ఇబ్బందుల గురి చేస్తుండడంతో ఈ విషయమై సోమవారం ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు దృష్టికి తీసుకెళ్లగా.. జిల్లాస్థాయి అధికారులతో మాట్లాడి వారం రోజుల్లో సమస్య పరిష్కరించి సంబంధిత స్థలాన్ని గ్రామపంచాయతీకి అందించనున్నట్లు తెలిపారని రాజు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బండారి సంజీవులు, ఎండ్రియాల్ మాజీ ఉప సర్పంచ్ సుధాకర్‌రావు తదితరులున్నారు.

టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం టిపిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాసనమండలిలో ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలని అన్నారు. శాసనమండలిలో కళాకారుల పక్షాన ప్రభుత్వానికి, మంత్రులకు సూచనలు చేసినందుకు గానూ టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌కు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులు సొంటెం సాయిలు యాదవ్, కళాకారులు వెంకన్న, శంకర్‌గౌడ్, దేవరాజ్, సొంటెం రాజలింగం యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కస్తూరి, కిషన్, దప్పు స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గణిత దినోత్సవ వేడుకలు



రామానుజన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని సోమవారం విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, ఆటపాటలు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రానికి రూపకల్ప గురించి వివరించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు శోభారాణి, శైలజ, స్రవంతితో పాటు విద్యార్థులున్నారు.